Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 300
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

బుధవారం, జులై 08, 2026

## ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది...



**-ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్**

**టిమీడియా?, జూలై 7, ఖమ్మం:**వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు.ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ, ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు

3లో

# మావోయిస్టుల కంటే గంజాయి, డ్రగ్స్ పెద్ద సవాల్

- స్మార్ట్ పోలీసింగ్ -- యూజింగ్ టెక్నాలజీ...
- సమీక్ష సమావేశంలో డీజీపీ సివి. ఆనంద్ ..

**టీ మీడియా,జూలై7,ఖమ్మం:** తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ -- యూజింగ్ టెక్నాలజీ' అనే లక్ష్యంతో పోలీస్ అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటన లో భాగంగా మంగళవారం జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణపై ఎస్బి కాన్ఫిరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణలో పకడ్బందీ చర్యలు, బేసిక్ పోలిసింగ్ పై దృష్టి, కీలక సంస్కరణలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీజిపీ మాట్లాడుతూ...పోలీస్ యూనిఫామ్ ధరించటం అదృష్టంగా భావించి..ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కోట్ల మంది జనాభాలో కేవలం 0.16 శాతం మందికే ఈ అవకాశం లభిస్తుందని డీజిపీ చెప్పారు. ఆ గౌరవాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి ప్రజల సేవకు అంకితం కావాలన్నారు.బేసిక్ పోలిసింగ్ పై దృష్టి పెట్టాలని, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి ఆస్తి నేరాలను అరికట్టాలన్నారు. చట్టం అనేది సామాన్యులకు రక్షణ కవచంలా అండగా ఉండాలని, కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలీసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అదేవిదంగా సివిల్, భూ వివాదాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోవద్దని, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఇసుక, మట్టి మాఫియా, రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఇకపై ఎఫెక్టివ్ పోలీసింగ్, స్మార్ట్ పోలీసింగ్ సమాజ శ్రేయస్సు, ప్రజలకు భరోసా ఇచ్చే దిశగా తెలంగాణ పోలీస్ ముందుకు సాగుతోందని, ఇందుకు గాను ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సీసీ కెమెరాలు, డేటా అనలిటిక్స్, సాక్ వ్యవస్థలతో, నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.ప్రదానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై కఠినం గా వ్యవహరిస్తామని డీజీపీ స్పష్టం చేశారు. ప్రస్తుతం మావోయిస్టుల కంటే గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఇప్పటికే ఈగల్ పోలీసు బృందాలు గంజాయి సరఫరా, రవాణా మూలలను కట్టడికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. “మాదకద్రవ్యాలపై యుద్ధం చేయాలి.. భావితరాలను కాపాడాలి” అని స్పష్టం చేశారు. డ్రగ్స్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తప్పవని డీజీపీ ఆనంద్ హెచ్చరించారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ఛాలెంజ్ గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారిందని, నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారని, ఇది పోలీసులకు సవాలుగా మారిందన్నారు. ఇందులో విద్యావంతులు ఎక్కువ నష్టపోతున్నారని అన్నారు




తెలంగాణలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం, ప్రత్యేక విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. వాహనదారులు వేగ పరిమితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి అని డీజీపీ స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.”అరైవ్ అలైవ్, డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గయని అన్నారు. రోడ్డు భద్రత కోసం ఈగల్ తరహాలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో నమోదవుతున్న నేరాల ధోరణులను, వాటిలో ఉన్న లోపాలను డీజీపీ సమగ్రంగా విశ్లేషించి, దర్యాప్తు నాణ్యత, సత్వర విచారణ, సాంకేతిక వినియోగం, ప్రజల భాగస్వామ్యం పెంపుదల ద్వారా మరింత సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ జిల్లా పోలీసింగ్, నేరాల ధోరణులు, సాంకేతిక ఆధారిత పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల

3లో





## సభలతో సరిపోదు.. సమస్యలు పరిష్కరించాలి

- సీతారామ ప్రాజెక్టుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి
- సాగుదారులందరికీ పోడు హక్కులు కల్పించాలి:సీపీఐ(ఎం)

**టీ మీడియా,జులై07,సింగరేణి(కారేపల్లి),:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు వచ్చి సభలు నిర్వహించడం మాత్రమే కాకుండా,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.మంగళవారం ఉసిరికాయలపల్లిలో మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఈ నెల 9న ముఖ్యమంత్రి చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించే రైతు ఆశీర్వాద సభలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన కీలక సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.గతంలో మూడు సార్లు జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి సీతారామ ప్రాజెక్టుకు పూర్తి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినా,ఇప్పటికీ ఆ హామీ అమలుకాలేదని విమర్శించారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా నిధుల పంపిణీలో ప్రభుత్వం విఫలమైందని,రైతులకు అవసరమైన యూరియా కూడా సకాలంలో అందించలేకపోతోందని ఆరోపించారు.సింగరేణి, కారేపల్లి,రఘునాథపాలెం మండలాలు సాగునీటి సౌకర్యం లేక ఎడారి ప్రాంతాలుగా మారాయని,సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలంటే జూలూరుపాడు వర్ధగుట్ట వద్ద టన్నెల్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని ముగ్గురు మంత్రులు ప్రాజెక్టు కాలువలను

3లో

# జిల్లాలో యూరియా కొరత లేదు

- రైతులు ఆందోళన చెందవద్దు...
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**టీ.మీడియా,జూలై7,మధిర:**జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లు, ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులకు అవసరమైన మేరకు యూరియా, ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.మంగళవారం మధిర నియోజకవర్గంలోని దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గోడౌన్, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో ఉన్న యూరియా, డీఏపీ, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లలో నమోదైన వివరాలతో సరిపోల్చి తనిఖీ చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఎరువుల పరిమాణం, రైతులకు పంపిణీ చేసిన బస్తాల సంఖ్య, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు, రానున్న సరఫరాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, వానాకాలం సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని, ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్ విధానం పారదర్శకమైన ఎరువుల పంపిణీకి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జిల్లాతో పాటు మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలు కూడా యాప్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.నానో యూరియా వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, ప్రయోగాత్మకంగా కొంత విస్తీర్ణంలో ఉపయోగించి ఫలితాలను పరిశీలించాలని సూచించారు.వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంట అవసరానికి తగిన మోతాదులోనే ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్డీవో ఖమ్మం శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 8 గంటలకే వైన్స్ బంద్..!

### బెల్ట్ షాపులకు అండగా మద్యం "సిండికేట్" దందా?

### చూసీ చూడనట్లు ఎక్సైజ్ శాఖ.. పై అధికారుల మౌనం ఎందుకు?

**టీ మీడియా,జూలై07,కూసుమంచి:**కూసుమంచి మండలంలో బెల్ట్ షాపుల వ్యవహారం రోజురోజుకూ బహిరంగంగా సాగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిరోజు రాత్రి సుమారు 8 గంటలకే నేలకొండపల్లి రోడ్డు వైపున ఉన్న శ్రీ తిరుమల వైన్స్ మూసివేయడంతో,మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులు బెల్ట్ షాపులనే ఆశ్రయించాల్సి వచ్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.లైసెన్స్ కలిగిన వైన్స్ దుకాణాలు సమయం పూర్తికాకముందే మూసివేయడం,అదే సమయంలో బెల్ట్ షాపుల్లో ఎమ్మార్పీ కంటే రూ.20 నుండి రూ.50 వరకు అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇది యాదృచ్ఛికమా? లేక బెల్ట్ షాపులకు లాభం చేకూర్చే సిండికేట్ వ్యవస్థా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.మండలంలోని అనేక ప్రాంతాల్లో బెల్ట్ షాపులు బహిరంగంగానే నడుస్తున్నాయని,పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎక్సైజ్ అధికారులు దాడులు,కఠిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే కాకుండా,అక్రమ మద్యం విక్రయాలు మరింత పెరుగుతున్నాయని అంటున్నారు.ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి,లైసెన్స్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, అలాగే అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# హోటళ్లు,
# స్వీట్ల దుకాణాలలో తనిఖీలు

### రెండు ఇంప్రూవ్‌మెంట్ నోటీసుల జారీ

**టీ మీడియా,జూలై7, సుజాతనగర్:**



ఫిర్యాదుల మేరకు మంగళవారం సుజాతనగర్‌లోని పలు హోటళ్లు, స్వీట్ల తయారీ, విక్రయ దుకాణాల్లో ఆహార భద్రత అధికారి శరత్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా కొన్ని ఆహార వ్యాపార సంస్థలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం తప్పనిసరిగా ఉండాల్సిన రిజిస్ట్రేషన్, లైసెన్సులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. సంబంధిత నిర్వాహకులు వెంటనే రిజిస్ట్రేషన్, లైసెన్సులు పొందడంతో పాటు ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించేందుకు మూడు లీగల్ నమూనాలు, మూడు సర్వైలెన్స్ నమూనాలను సేకరించి విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార పరీక్షా ప్రయోగశాలకు పంపించారు. అలాగే పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల్లో లోపాలు గుర్తించిన రెండు ఆహార వ్యాపార సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి శరత్ మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ బాధ్యత అని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఆహార వ్యాపార సంస్థ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ లేదా లైసెన్సు కలిగి ఉండాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించే ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో ఆహార భద్రత శాఖ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.



# ఆశ సమస్యల పరిష్కారానికై 31న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన

**టీ.మీడియా,జూలై7,చింతూరు:**ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండలంలో ఉన్నటువంటి మూడు పీహెచ్ఈలు ఏడుగురాళ్లపల్లి. తులసిపాక. మోతుగూడెం. ఆసడే సందర్భంగా ఆశ వర్కర్లతో సిఐటియు పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ. సిఐటియూ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈనెల 31 న జరిగే కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి ఆశ వర్కర్లందరూ పాల్గొనాలని అన్నారు.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ చింతూరు సీఐటీయూ మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్ మాట్లాడుతూ 2026 మార్చి 5న ప్రభుత్వం ఇచ్చిన హామీలు సర్క్యులర్స్. జీవోలు విడుదల చేయాలి. ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనం 26000 చెల్లించాలి. పర్మినెంట్ చేయాలి అన్ని రకాల సెలవులు. మట్టి ఖర్చులు ఇవ్వాలని. పని భారాన్ని తగ్గించాలి నియమాక లు ప్రభుత్వమే చేపట్టాల. అలానే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి.పెరుగుతున్న జనాభా కనుగునంగా ఆశ సంఖ్యను పెంచాలి. ఏఎన్ఎం జీఎన్ఎమ్ శిక్షణ పొందిన ఆశలకు పర్మనెంట్ పోస్టులు భర్తీలో ప్రాథమిక కల్పించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. ఆశ వర్కర్ సమస్యలపై చలో విజయవాడ సందర్భంగా ప్రభుత్వ యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి హామీలు ఇచ్చింది. వేతనాలు పెంపు మరియు ఇతర డిమాండ్స్ త్వరలో పరిష్కారం చేస్తామని మినిట్స్ కాపీ అందజేశారు. నాలుగు నెలలు దాటినప్పటికీ నేటికీ సమస్యలు పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నది. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ. ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్స్ వద్ద స్కీమ్ వర్కర్ ధర్నాల్లో ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని. అనంతరం సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాలు ఏ మెడికల్ ఆఫీసర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ కారం సుబ్బారావు. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్. సిఐటియూ మండల కమిటీ సభ్యులు. చింత రాంబాబు. ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు రవ్వ వీరమ్మ. మండల అధ్యక్షులు మడకం శ్రీదేవి.దుర్గ. ముత్తమ్మ. కాంతమ్మ. తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లిలో వైభవంగా శ్రీ పెద్దమ్మతల్లి వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఘనంగా నిర్వహించిన అమ్మవారి ఊరేగింపు..**

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ పెద్దలు**

**టీ మీడియా,జూలై07,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా కారేపల్లిలోని పురాతన ప్రసిద్ధి గాంచిన శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం కూడా అత్యంత వైభవంగా కొనసాగాయి.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఊరేగింపును గ్రామ వీధుల గుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పూలతో అలంకరించిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలు,డప్పు వాయిద్యాలు,భక్తి గీతాల నడుమ గ్రామ వీధుల గుండా ఊరేగించారు.గ్రామ పెద్దలు,మహిళలు, యువత,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి హారతులు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.ఊరేగింపు సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా భక్తులు గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని,ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని శ్రీ పెద్దమ్మతల్లిని ప్రార్థించారు.ఉత్సవాల నిర్వహణలో ఆలయ కమిటీ సభ్యులు, సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ),గ్రామ పెద్దలు,యువకులు విశేషంగా కృషి చేయగా,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు.



## ఘనంగా సీతలా (దాటుడు) పండగ

**టీ మీడియా, జూలై 7 ,పాలేరు:**లంబాడా సాంప్రదాయ పండుగ మంగళవారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని అన్ని లంబాడ తండాల్లో, గ్రామాలలో శీతల పండుగ ఘనంగా జరిగింది పిల్లలు పెద్దలు మహిళలు తెల్లవారి నుండి స్నానాలు ఆచరించి, నూతన దుస్తులు ధరించి శీతల పండుగ వేడుక లో ఉత్సాహంగా పాల్గొన్నారు. లంబాడా ప్రజలంతా ఊరేగింపుగా ఆయా తండాలు, గ్రామాల పురవీధుల్లో డప్పు మేళ తాళాలు మధ్య డీజే పాటలతో డ్యాన్సులు చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగారు. మహిళలు సాంప్రదాయ నైవేద్య బోనాలు ఎత్తుకొని శీతల తల్లి క్షేత్ర స్థలం కు చేరారు .నైవేద్యాలు గుగ్గిళ్ళు బెల్లం శీతల తల్లికి సమర్పించి తమ మొక్కులుచెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. పశువులకు వ్యాధులు సోకకుండా, ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో సిరిసంపదలతో విరజిల్లాలని లంబాడా ప్రజలు శీతల తల్లిని ఆకాంక్షించారు. తండా, గ్రామ పొలిమేర్లు కొలువై ఉన్న శీతల తల్లి వద్ద లంబాడ సాంప్రదాయ ప్రకారం పశువులను దాటించారు. ప్రతి సంవత్సరం జరుగు శీతల పండుగ మహోత్సవం పాలేరు నియోజకవర్గ పరిధిలోని నెలకొండపల్లి మండలంలోని మంగాపురం కూసుమంచి మండలంలోని లోక్య తండా, కోక్య తండా, బోటి మీది ,గంగ బండ, తండాల్లో,ధర్మ తండా, తిరుమల పాలెం మండలంలోని చంద్రు తండా ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా, తదితర గ్రామాలు, లంబాడి తండాలలో ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో లంబాడా పెద్దలు పాలేరు గ్రామ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ లూనావత్తు కొట్యా,, మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీను, బానోతు ఉపేందర్, మహేష్, భూక్య పంతులు, ఉప్ప, మహేష్, వెంకన్న, రమేష్, లచ్చు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం




**టిమీడియా?, జూలై 7, కురవి:**మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కురవి మండల ఇంచార్జ్ దూడపంగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి ప్రశాంత్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాదిగల హక్కుల సాధన కోసం, వర్గీకరణ లక్ష్యంగా ముప్పై రెండేళ్లుగా ఎమ్మార్పీఎస్ సాగిస్తున్న పోరాటాలను కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగు రాకేష్ మాదిగ, పాల్వాయి దిలీప్ మాదిగ, మేడి ప్రవీణ్ మాదిగ, అరుణ్ మాదిగ, దేశపాక వినయ్ మాదిగ, ఇరుగు రోహిత్ మాదిగ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది...

ఆహార పదార్థాల చట్టబద్ధ నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్‌ మాట్లాడుతూ, ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టుల కంటే గంజాయి, డ్రగ్స్ పెద్ద సవాల్

నియంత్రణ తదితర అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా 2026లో 1,700 కిలోల గంజాయి, 2025లో సుమారు 4,000 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వివరించారు. సమావేశంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, మహేష్, శ్రీనివాసులు, సర్వర్, సత్యనారాయణ, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

## సభలతో సరిపోదు.. సమస్యలు పరిష్కరించాలి

ప్రాంతాల వారీగా విభజించుకుని, ప్రజా ప్రయోజనాల కంటే కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లా మొత్తం సాగునీటి ప్రయోజనం పొందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని కోరారు. పోడు సాగుదారుల సమస్యను ప్రస్తావిస్తూ, గతంలో సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగానే పోడు భూముల సర్వే జరిగిందని గుర్తుచేశారు. గిరిజనులకు మాత్రమే హక్కు పత్రాలు ఇచ్చి, సర్వే పూర్తయిన గిరిజనేతర పోడు సాగుదారులను విస్మరించారని విమర్శించారు. వారందరికీ వెంటనే హక్కు పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కోల్ మైన్స్, మాదారం స్టీల్ ప్లాంట్, డోలమైట్ మైనింగ్ సంస్థల నుంచి అభివృద్ధి నిధులు తీసుకువచ్చే అవకాశాన్ని జిల్లా ప్రజాప్రతినిధులు వినియోగించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ఆ సంస్థల ద్వారా నిధులు మంజూరు చేసి సింగరేణి మండలంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో అరకొరగా ఇళ్లు మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులందరికీ ఒకేసారి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సభలు నిర్వహించడం మాత్రమే కాకుండా, గతంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదో ప్రజలకు వివరణ ఇవ్వాలని, లేకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, యనమనగండ్ల రవి, కేశగాని ఉపేందర్, వల్లభనేని మురళి, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య, అజ్మీర శోభన్, కొత్తూరి రామారావు, సురబాక సర్వయ్య, తలారి దేవప్రకాశ్, రేమల్ల వీరస్వామి, ముండ్ల ఏకాంబరం, వడ్డే అజయ్‌బాబు, దారావత్ వినోద్, కరపట్టి సీతారాములు, మద్దెల నాగయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, వల్లభోయిన కొండలరావు, కరకపల్లి రాయమల్లు, షేక్ సైదులు, ముక్క సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో విచ్చలవిడిగా కరెంటు కోతలు

**ఇష్టానుసారంగా విద్యుత్ నిలిపివేస్తున్న అధికారులు -- ప్రజల అవస్థలు**

**ప్రభుత్వ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో తాగునీరు లేక విద్యార్థుల ఇక్కట్లు**

**టీ మీడియా, జులై07, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో మండల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం సుమారు 9 గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తమైంది. పగలు--రాత్రి తేడా లేకుండా విద్యుత్ కోతలు విధించడంతో గృహిణులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపార సంస్థలు, చిన్న పరిశ్రమలు, కంప్యూటర్ సెంటర్లు, నీటి శుద్ధి కేంద్రాల పనితీరు స్తంభించడంతో వ్యాపారులు ఆర్థికంగా నష్టపోతు న్నారు. విద్యుత్ కోతల ప్రభావం ప్రభుత్వ విద్యాసంస్థలు, వసతి గృహాలపై కూడా తీవ్రంగా పడింది. కరెంటు లేక మోటార్లు పనిచే యక విద్యార్థులకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరుగుదొడ్లలో కూడా నీటి సరఫరా నిలిచిపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతి చిన్న వర్షానికే గంటల తరబడి విద్యుత్ నిలిచిపోవడం, లోపాలను సకాలంలో సరిచేయకపోవడం, ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాల్సిన విద్యుత్ శాఖ అధికారులు



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సింగరేణి మండలంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, విచ్చలవిడిగా విధిస్తున్న కరెంటు కోతలను వెంటనే నిలిపివేసి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని మండల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణి మండలంలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు





**టీ మీడియా, జులై07, సింగరేణి(కారేపల్లి):** గిరిజనుల ఆరాధ్య పండుగైన తీజ్ వేడుకలు సింగరేణి, గాదెపాడు గ్రామాల్లో మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సింగరేణి గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) పాల్గొని గ్రామ ప్రజలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శీతల సాతి దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గాదెపాడు గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో సర్పంచుల సంఘం అధ్యక్షుడు గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్, తండా నాయకుడు గుగులోతు రాంబాబు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శీతల సాతి దేవతలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మంచి వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్**

**సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో వైద్య శిబిరం విజయ వంతం**

**డాక్టర్ డిఎస్ఎల్ ఆనంద్**

**టీ మీడియా, జులై07, ఖమ్మం బ్యూరో**

ఆరోగ్యమే మహాభాగ్యం అని ఖమ్మం జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో గల ది సిట్ జన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బ్యాంకు ఆవరణలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహకార వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ది సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. నేటి సమాజంలో నిరంతరం పేదలకు వైద్య ఆరోగ్యం అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఇలాంటి వైద్య ఆరోగ్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో చేయూత ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్





గంగవరపు ఉషశ్రీ మాట్లాడుతూ భవిష్యత్తులో సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో అనేక మందికి వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా ఎక్కువ మందికి వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ప్రముఖ సీనియర్ వైద్యులు డిఎస్ఎల్ ఆనంద్ మాట్లాడుతూ మాకు సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, మీరు తప్పకుండా రావాలని కోరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడంతో పాటు రాయితీపై మందులు అందజేయడం గొప్ప మనసున్న మనిషి సాయిబాబు అని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా బ్యాంకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాము పాలు పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఇంకా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు వేముల రాజశేఖర్, సామాల అమర్ నాథ్, సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు, సొసైటీ బ్రాంచ్ మేనేజర్ కొత్తా సైదేశ్వరరావు, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.